# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం 21 మార్చి 2024

పేజీలు : 8


# మణికొండలో మట్టి వివాదం..

## చెప్పుతో కొట్టిన మహిళ



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 20)ః మనికొండ మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ ఫెస్ 2లో లైఫ్ స్పార్క్ నిర్మాణ సంస్థ నూతనంగా నిర్మాణం చేస్తుండగా అక్కడ తొవ్విన మట్టిని పక్కనే ఉన్న తమ సోంత జాగ లో పోస్తుండడంతో అదే కాలనీకి చెందిన ఆకుల రమేష్, ఆకుల స్వప్న స్థానిక మట్టి రవాణ చేస్తున్న డ్రైవర్ తాళం చెవి తీసుకొవడంతో డ్రైవర్ తమ సైడ్ ఇంజనీర్ బాలుకి చెప్పగా, బాలు సంఘటన స్థలానికి చేరుకొని తాళం చెవి అడగడంతో మిగతా 2లో

### పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు

# అందరూ సహకరించాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీ ఎన్.కోటి రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి20)ఃజిల్లాలో జరిగే పార్లమెంటు ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతతో పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన ఐడిఓసి సమావేశం హాలు లో సేక్టోరియాల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్విలేయన్స్, వీడియో వివింగ్ సర్వేలేన్స్, బృందాలతో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. మిగతా 2లో

# పేదల ఇంటి కల సాకారం చేస్తా

- స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌తో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా
- మేనిఫెస్టోను విడుదల చేసిన ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి, 20): భారతీయ జనతా పార్టీ పథకాలతో రూపొందించిన క్యూ ఆర్ కోడ్ ను మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ బి.జే.పి అభ్యర్థి ఈటల రాజేందర్ బుధవారం తన జన్మదినం సందర్భంగా శామీర్ పేట నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రంలో మేనిఫెస్టో, క్యూ.ఆర్ కోడ్ విడుదల చేశారు. వికసిత మల్కాజ్ గిరి, స్వచ్ఛ మల్కాజ్ గిరి, స్కిల్డ్ మల్కాజ్ గిరి, ఆరోగ్య- ఆయుష్మాన్ మల్కాజ్ గిరి, ఆత్మ నిర్భర నారీశక్తి మల్కాజ్ గిరి, డిజిటల్ మల్కాజ్ గిరి,మేక్ ఇన్ మల్కాజిగిరి పేరుతో మిగతా 2లో



### బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే దారిని తెరవాలంటూ

# రోడ్డెక్కిన స్థానికులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 20) : బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే దారిని మూసివేశారు. వందల ఏళ్ల నుంచి ప్రజలు వినియోగించుకుంటున్న ఈ రోడ్డును కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు వాళ్ల పనుల నిమిత్తం మూసి వేయడం వల్ల నిత్యం రాకపోకలు సాగించే వే లాది మంది వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి నిత్యం వేల మంది ఐటీ కారిడార్‌కు మిగతా 2లో

## రోడ్డు సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే

### - పరిష్కరించాలని హెచ్చరిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 20) : బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సామాజిక కార్యకర్తలు కిరణ్, రమేష్, పింటూ, రవితేజలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గాన్ని రాధా రియాల్టర్ సంబంధించిన సంస్థ వారు మూసివేయడంతో స్థానికంగా నివసించే వేలాది మంది ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మూసివేసిన రోడ్డును పునరుద్దరించాలని స్థానికంగా నివసించే సుమారు 400 మంది నార్సింగికి మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం సంఘటన స్తలంలో కలిసి సమస్య తీవ్రతను విచారించామని తెలిపారు. మిగతా 2లో

## పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు

# అందరూ సహకరించాలి

**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 16న విడుదల అయినందున, అప్పటి నుండి జూన్ 6 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చినందున జిల్లాలో వికారాబాద్,కోడంగల్, పరిగి, తాండూర్ నియోజకవర్గాలలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిఎంసి) నిబంధనలు, సేక్టరియాల్ ,ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలేయన్స్ టీం బాధ్యతలను తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. జిల్లాలో 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, ఎస్ ఎస్ టి 6, మూడు షిఫ్టులలో 24/7 పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు.మీ పరిదిలో పర్మిషన్ లేకుండా ఎలాంటి ర్యాలి , సభలు, సమావేశాలు జరగడానికి వీలు లేదన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు హోం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజేసి రసీదు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఎన్. కోటి రెడ్డి మాట్లాడుతూ....స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్టార్ అధికారులు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీం లు క్షుణంగా అద్యాయనం చేసి పోలీస్ మరియు రెవెన్యూ సమన్వయంతో పని చేయాలన్నారు. అక్రమ నగదు, లిక్కర్, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 6 ఎఫ్ఎస్టి, 6 ఎస్ ఎస్టి, 2 టీం లు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెలగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు.సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు.

ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ వీర కాంతం, రాం రెడ్డి ఎన్నికల నిర్వహణ పై శిక్షణ నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్,వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర,జడ్పీ సీఈఓ సుదీర్ , కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్ రావు , ఎన్నికల విభాగం సుపరిండెంట్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరామని వెల్లడించారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించిన రాధా రియాక్టర్ సంస్థ యజమానికి వెంటనే రోడ్డుకు అడ్డంగా ఉన్న షెడ్‌లను తొలగించాలని ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని హెచ్చరించారు. తొలగించని ఎడల సంబంధిత అధికారులతో బైరాగిగూడ ప్రాంతానికి వచ్చి తానే స్వయంగా సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరాగిగూడ పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే దారిని తెరవాలంటూ

# రోడ్డెక్కిన స్థానికులు

**మొదటిపేజీ తరువాయి...** ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ దారిని మూసివేయడం వల్ల దాదాపు 8 కిలోమీటర్లు ట్రాఫిక్‌లో అదనంగా తిరిగి వెళ్లాల్సి వస్తుందని, ఉద్యోగులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని మూసివేసిన రహదారిని తెరిపించాలని కోరుతున్నారు. ఎన్ని సార్లు చర్చలు జరిపినా సఫలం కాకపోవడం, వారి పనిని యధావిధిగా కొనసాగిస్తున్నారని వారి గోడును వెల్లగక్కుతున్నారు. ఈ మేరకు నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్‌కు బుధవారం వివరించి సమస్యను పరిష్కరించాలని కోరారు. రోడ్డును వెంటనే తెరిపించకపోతే కలెక్టర్, మంత్రులకు కలిసి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అక్కడికి వచ్చిన ప్రజలు తెలియజేశారు.

## ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన బిజెపి నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 20):రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు బుధవారం ఘట్కేసర్ మండల బిజెపి నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని ఆయన నివాసంలో జరిగిన వేడుకలో ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తో కలిసి పాల్గొని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతంను కలసి శుభాకాంక్షలు

### తెలిపిన పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు



**ప్రీతంకు శుభాకాంక్షలు తెలుపుతన్న పోచారం మున్సిపాలిటీ నాయకులు.**

ఘట్ కేసర్‌రూరల్,మేజర్‌న్యూస్ (మార్చి20): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నాగరి ప్రీతంను పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి శ్రీనివాస్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురారి పల్లి గ్రామపంచాయతీలో

## రికార్డులు పరిశీలించిన డిఎల్పిఓ సాంబిరెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 20) : మండల పరిధి లో మురారిపల్లి గ్రామపంచా యతీ రికార్డులను పరిశీలించ దం జరిగిందని డిఎల్పిఓ సాంబిరెడ్డి అన్నారు. బుధవా రం శామీర్‌పేట మండలం మురారి పల్లి గ్రామపంచాయతీ లోని రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ రంతు భాషను పంచాయతీ గ్రామపంచాయతీ రికార్డుల వివరాలను అడిగి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ షేక్ రంతు బాషా, కరోబార్ ఉన్నారు.



మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ నుండి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అక్కల సురేష్ కుమార్ ,నక్క కిషోర్ గౌడ్ రాంగోని రాకేష్ గౌడ్ భాను ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...
కీసర మేజర్ న్యూస్ (మార్చి,20)

# మణికొండలో మట్టి వివాదం..



**మొదటిపేజీ తరువాయి...** చిలికి చిలికి గొడవగా మారి స్వప్న బాలు పై చెప్పుతో దాడి చేసింది. ఇదేం న్యాయం అంటూ నిర్మాణ సంస్థ బిల్డర్ ఉపేందర్‌రెడ్డి అడగగా గొడవ పెద్దదిగా మారి నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఇరువురిపై కేసులు నమోదు చేసుకున్నారు. వినాయకనగ ర్‌లో నిర్మాణాలు చేస్తున్న ప్రతి బిల్డర్స్‌పై స్థానికులు ఒత్తిడి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# పేదల ఇంటి కల సాకారం చేస్తా



**మొదటిపేజీ తరువాయి...** ఈ మేనిఫెస్టో ను ఈటెల విడుదల చేశారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, మే 13న దేశవ్యాప్త ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ మల్కాజిగిరి లో ఎన్నికల శంఖాన్ని పూరించారని, ఈ సారి 400 స్థానాలకు తగ్గకుండా పార్టీ గెలిచే స్థానాల్లో మల్కాజిగిరి కూడా ఉండాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమకారుడిగా నా చరిత్ర మీకు తెలిసిందేనన్నారు.తొలి ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా పనిచేసిన విషయాన్ని ఈటెల గుర్తు చేస్తూ, మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా నేను మీ ముందుకి వచ్చానని, స్వచ్ఛమైన మనస్సుతో నన్ను ఆశీర్వదించాలని కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యతో యువత బాధపడుతున్నారని, భారత ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో ఈ నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఈటెల హామీ ఇచ్చారు.ఇక్కడ పేదలు స్థలం కొనే భాగ్యం లేకుండా పోయిందని, వారి సొంత ఇంటి కలగానే మిగిలిందని,తనకు ఇక్కడ ఎం.పి గా గెలిపించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల 37 వేల స్కీమ్ తో ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్ , ఎయిమ్స్ తో పాటు వైద్య సౌకర్యాల కల్పనలో మరింత చేరువ చేసే ఏర్పాటు చేస్తానని, ఈటెల ప్రజానీకానికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం కన్వీనర్ ఆర్.కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# వివాహేతర సంబంధమే హత్యకు కారణం

- మన్నేగుడాలో జరిగిన హత్య కేసులో వీడిన మిస్టరీ
- కేసు వివరాలు వెల్లడించిన పరిగి సిఐ శ్రీనివాస్



మన్నేగుడలో జరిగిన హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న పరిగి సిఐ శ్రీనివాస్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 20). వివాహేతర సంబంధమే ఓ వ్యక్తి హత్యకు దారితీసిందని పరిగి సీఐ శ్రీనివాస్ వెల్లడించారు. పూడూరు మండల పరిధిలోని చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మన్నెగూడ ప్రాంతంలో జరిగిన హత్య కేసును చేదించిన పోలీసులు బుధవారం పరిగి సర్కిల్ కార్యాలయ ంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసుకు సంబంధించిన వివరాలను సిఐ శ్రీనివాస్ వెల్లడించారు. బొంపల్లి గ్రామానికి చెందిన అనిత తన మేన బావైన కళాపురం గోపాల్ తో వివాహేతర సంబంధం పెట్టుకుందని, ఆమె భర్త సంజయ్ వాళ్ళ వివాహేతర బంధానికి అడ్డు వస్తున్నాడని అతని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుని హత్యకు ప్లాన్ చేశారని పేర్కొన్నారు. దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాళ్లపురం గోపాల్ మేన బావ, పరిగి మండలం బర్కత్ పల్లి గ్రామానికి చెందిన బల్ల లాలు ప్రసాద్, మృతుడి భార్య అనిత అందరూ కలిసి ఒక పథకం ప్రకారం హత్య చేయాలని అందుకు సమయం కోసం వేచి చూసి ఈనెల 17వ తేదీ సాయంత్రం మృతుడు సంజ య్‌ను గోపాల్, లాలూ ప్రసాద్ ఇద్దరు కారులో ఎక్కించుకొని వికారాబాద్ తీసు కుని వెళ్లి అక్కడ మద్యం తాగించి అనంతరం ఎంకేపల్లి గ్రామ శివారులో జిందాతిలిస్మత్ పామ్ ల్యాండ్ మెయిన్ గేట్ వద్ద మళ్ళీ మద్యం తాగుతూ గోపాల్, లాలు ప్రసాద్ ఇద్దరు ముందే అనుకున్న విధంగా గోపాల్ రాయల్ స్టాగ్ ఫుల్ బాటిల్ సీసా తీసుకొని సంజయ్ తల వెనుక బలంగా కొట్టి, మరల కట్టే తీసుకొని తల వెనుక కొట్టగా సంజయ్‌కు గాయమై తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. దీంతో వారు అక్కడి నుండి తప్పించు కుని వెళ్లారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా భాగంగా బుధవారం కళాపురం గోపాల్, లాలు ప్రసాద్,అనిత ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరిం చినట్లు తెలిపారు. హత్యకు పాల్పడిన ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్, చన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా

# హెూమ్ ఫర్‌ది డిసబిలిటిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 20) : పార్లమెంటు సభ్యులు ఈటల రాజేం దర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మూడు చింతలపల్లి మండలం జగ్గం గూడాలోని హెూమ్ ఫర్ ది డిసబిలిటిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. హుజురాబాద్ మాజీ శాసన సభ్యులు భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజి గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా హెూమ్ ఫర్ ద డిసబిలిటి జగ్గంగూడలో సుమారు 500 మందికి పైకి వటర్ బాటిళు ,, బిరియని అందించడంతో పాటు శామీర్‌పేట ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగుల కు బ్రేడ్, బిస్కిట్స్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. బిజెపి నాయకులు మాట్లా డుతూ తెలంగాణ రాక ముందుకు తెలంగాణ కోసం తెలంగాణ ప్రజల కోసం అడుగడుగునా నిలబడి తెలంగాణ ప్రజలను ఆదరించిన ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా మాకు తోచిన విధంగా పేదలకు పెద్దగా ఒక పూట కడుపునిండా భోజనం పెట్టే అవకాశం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్ గౌడ్, మాధవ రెడ్డి కాసుల కరుణాకర్ గౌడ్, మేడ్చల్-జిల్లా బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్ మంచినీళ్ళ లక్ష్మణ్, బీజేపీ తూముకుంట మున్సిపాలిటీ పెద్దలు, ఈటెల రాజేందర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఈటెల జన్మదిన వేడుకల్లో కౌకుట్ల



కీసర,మేజర్ న్యూస్:మల్కాజిగిరి భాజపా పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగాయి. భాజపా పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్ లు హాజరయ్యారు. ఈటెల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆత్మీయతను పంచుకున్నారు. బీఆర్ ఎస్ లో చురుకుగా ఉంటూ మేడ్చల్ నియోజకవర్గములో, నాగారం మున్సిపల్ లో గులాబీ జెండా గెలుపుకు పూర్తిస్థాయిలో కృషిచేసిన చంద్రా రెడ్డి ఒక్కసారిగా భాజాపా నేత ఈటెల వేడుకలో కనిపించడం చర్చకు దారితీసింది. ఏదిఏమైనా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఈటెల కోసం చంద్రా రెడ్డి మరోసారి తన రాజకీయ చేతురతతో బిజెపి గెలుపునకు కృషిచేస్తారని బిజెపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ మహేష్ యాదవ్, రవి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మాణాలు

### చర్యలు తీసుకుంటాం... స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 20): శామీర్‌పేట మండలం రాజీవ్ రహ దారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు, హరితహారం చెట్లను సైతం నరికి వేయడం, పార్కింగ్ స్థలంలో నిర్మాణాలు, వాహనదారులకు, పాదా చార్లకు ఇబ్బందికరంగా మారుతున్న వైనం. వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో ఇష్ట రాజ్యాంగ నిర్మాణాలు చేపడుతున్నారు. రాజీవ్ రహదారి రోడ్ల పైన నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. శామీర్‌పేట కార్యదర్శిని అడగగా మేము నోటీసులు జారీ చేస్తామన్నారు. పాదాచార్లకు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యలు లేకపోవడంలో అధికారులు విఫలమయ్యారని, నిర్మాణాలు పూర్తయ్యేంతవరకు వాటి పైన దృష్టి పెట్టకపోవడం, కంప్లైంట్ ఇస్తేనే మాత్రం చూసి చూడనట్టు వివరించడం, ప్రజల కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం నిలువెత్తు నిదర్శనమే ఈ నిర్మాణం అడ్డుకోకపోవడం.ఇకనైనా పై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.శామీర్‌పేట స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి ప్రజలకు, వాహనదాలకు ఇబ్బందికరంగా ఉంటే విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజా నాయకుడు ఈటెల రాజేందర్

### పీర్జాదిగూడ కార్పొరేషన్

### భాజపా అధ్యక్షుడు నెమలి కొండ అనిల్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 20)ః ప్రజా శ్రేయస్సుకై నిరంతరం కృషి చేసే మనసున్న మహా నేత ఈటెల రాజేందర్ అని పీర్జాదిగూడ కార్పొరేషన్ భాజపా అధ్యక్షుడు నెమలి కొండ అనిల్ రెడ్డి అన్నారు. ఈటెల రాజేందర్ జన్మదినం సంద ర్భంగా బుధవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవచూపి ప్రజానాయకుడిగా ఎదిగారాని అన్నారు. జరుగబోయే మాల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజ యం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు చిత్తరంజన్ రెడ్డి, సంకీర్తన రావు తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా కాంగ్రెస్ నేత గుజ్జుక నర్మద పరుశురాం

# వివాహ మహెూత్సవ వేడుకలు



పెద్ద ఎత్తున్న తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులు

కీసర, మేజర్ న్యూస్): వివాహ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, పేదల పెన్నిది, ఆపదలో అక్క అంటే నేనున్నానంటూ అదుకునే నైజం ఆ దంపతుల సొంతం. వారే దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ 2వ వార్డు కాంగ్రెస్ నాయకురాలు గుజ్జుక నర్మద పరుశురాం దంపతుల వివాహ మహెూత్సవ వేడుకలు కార్యకర్తలు అభిమనుల మధ్య ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజా సేవే పరమావధిగా పని చేస్తూ ముందంజలో దూసుకెళ్తున్న ప్రజా నాయకురాలు గుజ్జుక నర్మద పరుశురాం దంపతుల 15వ వివాహ్ మహెూత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానుల మాట్లాడుతూ... ఆర్‌జికె కాలనీ అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని గుర్తు చేసుకొని దంపతుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ పుణ్య దంపతులు నిండు నూరేళ్లు జీవించి మరెన్నో పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్ ,దమ్మయి గూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామరావు, సీనియర్ నాయకులు గండి యాదగిరి గౌడ్, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, వర్కింగ్ ప్రసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవ రెడ్డి, మహిళ అధ్యక్షులు శోభారాణి మహిళ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు, యుత్ అధ్యక్షులు సుమేశ్, కాంగ్రెస్ నాయకులు పోలు సంతోష్ గౌడ్, దిలీప్, మనుపటి శ్రీనివాస్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ మహిళ నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనగర్‌లో బాలాజీ తిరుకళ్యాణోత్సవాలు

- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి





మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి20): తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీనగర్‌లోని శ్రీఆదిలక్ష్మి అలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర తిరుకళ్యాణ మహోత్సవం అంగరంగ శైభవంగా జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహోత్సవాలు విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ ,తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటుకార్ మధుమోహన్ ,ఆలయ అనువంశక వ్యవస్థాపక ధర్మ కర్తలు శేషం జగన్నాధాచార్యులు, సింహ్మాచార్యులు పిలుపునిచ్చారు. బుధవారం శ్రీనగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మార్చి 21 గురువారం నుండి మార్చి 24 ఆదివారం వరకు నాలుగు రోజుల పాటు తిరుకళ్యాణ ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాల ప్రకారం నిర్వహి స్తామని పేర్కొన్నారు. 21 మార్చిన స్వామివారి ఊరే గింపు,22న ఎదుర్కోలు,తిరుకళ్యాణం మహోత్సవం, 23న రాత్రి రథోత్సవం,24న తిరిగి మంఖాల్ గ్రామానికి ఉత్సవమూర్తులు ఊరేగింపుగా తరలి స్తున్నల్లు వివరించారు. నాలుగు రోజుల పాటు భక్తులకు నిత్య అన్నాదాన కార్యక్రమం వీరేందర్‌గౌడ్ సహకారంతో నిర్వహిస్తామనితెలిపారు. 110 సంవత్సరాలుగా ఆనవాయితిగా వస్తున్న తిరుకళ్యాణ ఉత్సవాల్లో ప్రతియేట భక్తులు అధిక సంఖ్యలో పెరుగుతున్నారని ఈ సంవత్సరం 20 వేల వరకు హాజరుయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటు లేకుండా ఏర్పాటు పూర్తి చేశామని అన్నారు. శ్రీనగర్, తుక్కుగూడ , మంఖాల్,రావిరాల, సర్ధార్‌నగర్ మహేశ్వరం, కందుకూర్ వివిధ మండలల నుండి అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ మధుమోహన్ గుప్త, కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, బాకీ విలాస్, నాయకులు శివయ్యగౌడ్,సుధాకర్, శ్రీనివాస్ నాయక్, నర్సింహ్మగౌడ్, శ్రీనివాస్ యాదవ్, చేన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 20 )ఆమనగల్లు పట్టణంలోని వెంకటగిరి దేవస్థానంలో స్వయంభు శ్రీ శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి 124 బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి అర్చకులు యజ్ఞ హోమాల కార్యక్రమాన్ని వేదమంత్రాల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం హోమం చేశారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రధాన అర్చకుడు కిట్టయ్య తెలిపారు. బుధవారం నిర్వహించిన యజ్ఞ కార్యక్రమంలో సంఘ సేవకుడు పాపిశెట్టి రాము దంపతులు, బిక్కు మల్ల నరసింహ దంపతులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో నిహాల్, అనిల్, వెంకటరమణాచారి, కృష్ణ చైతన్య చారి, సంజీవ్ పాండే, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలి

▶▶ యాచారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపు ▶▶ చల్ల నరసింహారెడ్డి

▶▶ ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం ▶▶ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గులాం అక్బర్

యాచారం మేజర్ న్యూస్ (మార్చి 20): తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల తమ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గులాం అక్బర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్మన్ పదవి రావడం యాచారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేయడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు ఇవ్వడం సంతోషం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్. మాజీ ఎంపీటీసీలు గులాం సందాని. గడల మాధవి మల్లేష్.. బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరుమలేష్. దింది రామ్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ విమానాశ్రమంలో మాజీ ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 20 )నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మల్లురవి పేరును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సానుకూలంగా ఉండటం పట్ల గురువారం ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవిరఘురాములు. ఎంపీటీసీ రమేష. సుధాకర్ తది తరులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం కార్యకర్తలతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్, వెంకటయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ నూతన కమిటీ ఏర్పాటు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 20): మణికొండ మున్సిపల్‌లోని నెమలినగర్‌లో మరియు తదితర కాలనీల నుండి ఎస్ ఎఫ్ ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ నూతన కమిటిని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిఐటియు గండిపేట మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చయడం జరిగింది. ఈ సందర్భంగా 2 మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా కార్యదర్శిగా రేణుక, అధ్యక్షురాలిగా సత్య, వీరితో పాటు మిగతా సభ్యురాళ్లు జ్యోతి, చందన, మానస, దీపిక, నందిని, ఉమాతో పాటు మిగతా విద్యార్థులకు సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు జగన్, మరియు ప్రకాశ్ కారత్ హజరై మాట్లాడుతూ మీరందరు కలిసి చదవుకొని విద్యా హక్కు చట్టాలను రక్షించుకునే విధంగా మీరందరూ కలిసి మెలిసి ముందుకు వెళ్లాలని, చాలా విద్యాసంస్థలలో విద్యార్హత లేకున్నా టీ చర్లను నియమించి నాణ్యమైన విద్య అందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు. వీటి అన్నింటిపైనా పోరాటం కోసం 1970లో ఏర్పడి ఈ ఎస్ఎఫ్ఐ ఇప్పటివరకు విద్యార్థుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు.

## అంగన్వాడిల ఆధ్వర్యంలో పోషణ పక్షం వేడుకలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 20 ) ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గురువారం పోషణ పక్షం వేడుకలు ఘనంగా జరువుకున్నారు ఈ సందర్భంగా చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలు వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని ఆమె కోరారు. అనంతరం పోషక పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఆయాలు మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. అయాన్ అనే చిన్నారికి అన్న ప్రసన్న కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ మహిళలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (మార్చి 20): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి తెలంగాణ అర్బన్ ఫైనాన్స ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలమేంట్ కార్పొరేషన్ చైర్మన్‌గాఎన్నికైన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షాలు తెలిపిన మహేశ్వరం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గొల్లూరి రాజు, మండల కిసాన్ అధ్యక్షులు ఇమ్మిడి ప్రవీణ్ పటేల్ ,మన్సాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల శ్రీశైలం, ఎండీ షరిష్,సుదాకర్, జగధీష్, రమేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

● కాంగ్రెస్ పార్టీ మండల గిరిజన నాయకులు వినోద్ కుమార్



వాలీబాల్ కిట్టును అందజేస్తున్న వినోద్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 20)ః యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ మండల గిరిజన నాయకులు వినోద్ కుమార్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ అనుబంధ గ్రామమైన తుపాకుల తండాలో యువతకు కాంగ్రెస్ పార్టీ గిరిజన యువ నాయకులు వినోద్ కుమార్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు. క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం వెంకటేష్, దశరథ్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శోభన్ బాబు వర్ధంతి వేడుకలు



శోభన్ బాబు చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పిస్తున్న శోభన్ బాబు అభిమాన సేవా సంఘం

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 20)ః అభిమాన, అందాల నటుడు దివంగత శోభన్ బాబు వర్ధంతిని శోభన్ బాబు అభిమాన సేవా సంఘం ఆధ్వర్యంలో మేడిపల్లిలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు లర్పించారు. ఈ సందర్భంగా కుతాడి నర్సింహా మాట్లాడుతూ కుటుంబ కథ చిత్రాలతో తెలుగు చలన చిత్ర రంగంలో మకుటం లేని మహారాజుగా శోభన్ బాబు వెలుగొందారన్నారు. తన నటనతో ఎంతో మంది ప్రేక్షకుల అభిమాన నటుడిగా ఆధరణ పొందడం ఒక్క శోభనా బాబుకే సాధ్యమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో తూళ్ళ బిక్షపతి గౌడ్, గడ్డం లక్ష్మణ్, ఎస్. సంతోష్ గౌడ్, ఎస్, గణేష్, రాఘః రెడ్డి, చాంద్పాష, ఖాదర్, ఉదయ్, శ్రీనివాస్, చింటు, సువర్ణ, ఆమని, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం



గురునాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 20): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్ రెడ్డికి ప్రభుత్వం రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించడంతో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. బుధవారం కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, పాండప్ప, భీమ్‌రెడ్డి, శ్యామప్ప, ఎంపీటీసీ రాములు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

# రంజాన్ సందర్భంగా మస్జీద్‌లలో ముస్లింల ప్రత్యేక ప్రార్ధనలు



ఉపవాస దీక్ష చేపట్టిన చిన్నారికి కర్జూర్ తినిపిస్తున్న ముస్లిం సోదరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 20): ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలతో మస్జీద్‌లలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. కొడంగల్ పట్టణంలోని మస్జీద్‌లను విద్యుత్ దీపాలతో ముస్తా బు చేశారు. రంజాన్ సందర్భంగా కర్జూరాలు, ఇతర పండ్లు విక్రయించే దుకాణా లు వెలిశాయి. ముస్లిం సోదరులతో పాటు చిన్నారులు ఉపవాస దీక్షలు చేపట్టి మస్జీద్‌లలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొంటున్నారు.

# గ్రామాల్లో ఎన్ఆర్ఇజిఎస్ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలి

## టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి20)ఃఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి గ్రామ పరిధిలో ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా జరిగే పనులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా ఎక్కడైతే తక్కువ శాతం పనులు జరుగుతున్న గ్రామాలలో లేబర్ సమావేశాలు నిర్వహించి ,లేబర్ ను సమీకరించి 100 శాతం పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సిసి రోడ్లకు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న పనులన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 565 గ్రామ పంచాయతిలలో ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయాలని ఆదేశించారు. గ్రామంలో ముళ్ళ పొదలు క్లియర్ చేయడం,రోడ్లకు సంబంధించి భూమి చదును చేయడం గ్రామాలలో పెండింగ్ ఉన్న పనులన్నింటిని పూర్తి చేసి , పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు.గ్రామ పరిధిలో పంచాయతి సెక్రెటరిలను ఇన్వాల్వ్ చేసి గ్రామానికి ఉపయోగపడే పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్సులో డిఆర్‌డిఎ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# లేబర్ కార్డు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

● జన్ సాహస్ సంస్థ మండల కో ఆర్డినేటర్ రవీందర్
● రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్



లేబర్ కార్డులు పంపిణీ చేస్తున్న జన్ సాహస్ సంస్థ నిర్వాహకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 20)ఃభవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు లేబర్ కార్డు సేవలు సద్వినియోగం చేసుకోవాలని జన్ సాహస్ సంస్థ మండల కో ఆర్డినేటర్ రవీందర్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ తో కలసి కార్మికులతో మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు లేబర్ కార్డు పొందాలని సూచించారు. ఈ కార్డు తీసుకోవటం ద్వారా కార్మికుడి ఇంట్లో ఇద్దరి కూతుళ్ళకు పెళ్లికి వివాహా కానుక కింద ఒక్కరికీ రూ.30 వేలు, ఇద్దరి కూతుళ్ళకు రెండు డెలివరీలకు ఒక్కొక డెలివరీకి రూ.30 వేలు వస్తాయన్నారు. సాధారణ మరణం పొందితే రూ. 1 లక్ష 30 వేలు, ప్రమాదవ శాత్తు మరణిస్తే రూ.6 లక్షల 30 వేలు బీమా సదుపాయం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లేబర్ కార్డు ద్వారా అనేక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని తెల్ల రేషన్ కార్డు కలిగిన వాళ్లు అందరూ ఉపయోగించు కోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్, సాయికుమార్, సుశీల, రాధా, సునీత, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం జిల్లాలో కో-ఆపరేషన్ సొసైటీ ఏర్పాటు చేశాం

## జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి



ఎస్పీ కోటిరెడ్డికి బోకే అందజేస్తున్న సొసైటి సభ్యులు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి20)ఃపోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం జిల్లాలో కో-ఆపరేషన్ సొసైటీ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ వార్షిక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా చేసిన వార్షిక కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాల గురించి సొసైటీ సభ్యులకు అందాల్సిన బెనిఫిట్స్, వెల్ఫేర్‌ల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....పోలీస్ సిబ్బంది ఎవరైనా మరణించిన, సిబ్బంది రిటైర్మెంట్ సమయంలో మరియు పోలీస్ సిబ్బంది పిల్లల ఉన్నత చదువుల కొరకు ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్ షిప్ లు కో-ఆపరేషన్ సొసైటీ తరుపున ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు.భవిష్యత్తులో కో ఆపరేటి వ్ సొసైటీ ద్వారా తీసుకోవాల్సిన పనులను సొసైటీ బాడీ మెంబర్స్ అందరు కలసి సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో వికారాబాద్ జిల్లా పోలీస్ తరుపున ఎల్లప్పుడు ముందుంటామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,ఏఆర్ డీఎస్పీ వీరేష్ ,ఎస్బీ సీఐ రాజు,డిసిఆర్‌బి సీఐ వెంకటేశం, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి20)ఃజిల్లాలో( ఎస్ ఎస్ సి ) పదవ తరగతి పరీక్షల నిర్వహణలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు.బుధవారం ఉదయం ఆయన విద్యాశాఖ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నా పత్రాల తరలింపులో ఫోర్ విల్లర్ (కార్) వెహికల్ లోనే పూర్తి పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల తో పరీక్ష కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పరీక్షలు పూర్తి అయిన తర్వాత హ్యాండ్ ఓవర్ చేసే వరకు పరీక్ష సెంటర్ విడిచి వెళ్లరాదని సూచించారు.చీఫ్ సుపరిండెంట్‌లు తహసిల్దార్లు పూర్తి బాద్యత వహించాలని ఆదేశించారు. ఎస్‌హెచ్ఓ, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో పరిక్షల నిర్వహణ జరగాలన్నారు. డ్యూటీలో ఉండే ఏఎన్ఏంలు,అంగన్వాడి సిబంది ఎవ్వరు కూడా మొబైల్ ఫోన్‌లు వాడరాదని ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఎన్.కోటి రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో ఉండే 80 సెంటర్లలో చెక్ చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.పూర్తి ఎస్కార్ట్ తో పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నా పత్రాల తరలింపు జరుగుతుందని తెలిపారు.ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లా విద్యా శాఖా అధికారి రేణుకాదేవి దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం
21 మార్చి 2024

# తెలంగాణ రాష్ట్ర సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన పలువురు నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 20): తెలంగాణ రాష్ట్ర సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తో పాటు పలువురు నాయకులు కలిశారు. మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా చైర్పర్సన్ తీగల అనిత హరినాథరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో బుధవారం నాడు కలిశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు కలిసి పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ తీసుకురావాలని అన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు నిరుపేదలకు అండగా నిలబడుతుంది, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేరా బాలకిషన్ ( బాలన్న ) ఆకుల అరవింద్, వెంకటాపురం మాజీ సర్పంచ్ బోర్ర జగన్ రెడ్డి,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

**- మాజీ ఉద్యోగులు విరమణ పొందిన వారికి సన్మానం**

**- బిఎంసి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 20): వివిధ హోదాలో ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేసి పదవి విరమణ పొందిన వారికి ఘనంగా సన్మానించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ సాయి బాలాజీ హోమ్స్ కాలనీలో వివిధ హోదాలలో ప్రభుత్వం ఉద్యోగులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన మాజీ ఉద్యోగులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని వారికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమాశంకర్, శ్రీరామ్ శర్మ, చంద్రయ్య, ప్రకాష్, కిషోర్, చెన్నయ్య, పవన్, నందకిషోర్, గిరి, ప్రసాద్, శ్రీకాంత్, నందకిషోర్, అరుణ్ గౌడ్, వెంకటేష్, రాజు గౌడ్, కృష్ణ, రమణ, అభిలాష్ కాలనీ వాసులు తదితరులుపాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత



కీసర,మేజర్ న్యూస్:చిర్యాల్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన పలు ఇండ్ల నిర్మాణాలను తహశీల్దార్ అశోక్ కుమార్ కూల్చివేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయి అని గ్రామస్థుల నుండి ఫిర్యాదులు రావడంతో కీసర తహశీల్ధార్ బుధవారం చర్యలు చేపట్టారు. చిర్యాల్ సర్వే నెంబర్ 59లో నిర్మించిన 9ఇండ్లను జేసిబితో సిబంధితో కూల్చివేశారు.



# ఎల్బీనగర్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతానని తెలంగాణ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటు పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా కలిసి కట్టుగా ముందుకు సాగుదామని ఆయన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలిపారు. తెలంగాణ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన రాంరెడ్డిని పలువురు ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీ కార్యాలయంలో ఎల్బీనగర్ ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలి సంబందిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని ఎప్పటిప్పుడు పరిష్కరించేందుకు ముందుకు సాగుతానని మల్‌రెడ్డి రాంరెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ ప్రత్యేక పాలన నుంచి బయటపడి పేదలకు అనుకూలమైన ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. వంద రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు వాగ్దానం చేసినహామీలను నెరవేరుస్తు ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.

# నూతనంగా సెలెక్ట్ అయిన మీర్‌పేట్ ఫాస్టర్స్ వెల్ఫర్ అసోసియేషన్ కమిటి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 20): క్రైస్తవ సంఘాల ఐక్యత సంక్షేమ కొరకు మీర్పేట్ కార్పొరేషన్ లో నూతనంగా పాస్టర్ వెల్పర్ అసోసియేషన్ కమిటీ ఎన్నుకున్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుధవారం నూతన కమిటీ పాస్టర్స్ వెల్పర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్గా పాస్టర్ డాన్య బాబు, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ వరప్రసాద్, పాస్టర్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి ఐజాక్, సహాయ కార్యదర్శి జయపాల్, కోశాధికారి పాస్టర్ జాన్, పాస్టర్ హరిబాబు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా ప్రమోద్ తోపాటు జయపాల్ ఎన్నుకోబడినారు. ఏం ఏం సి క్రైస్తవ సంఘాల నియమావళి చట్టబద్ధమైన సలహాదారులు అడ్వకేట్ కిషోర్, గురువయ్యలను ఎన్నిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎడ్గర్ సాతులూరు దైవసేవకులను అసోసియేషన్‌లకు క్రైస్తవ ఐక్యత సంక్షేమ గురించి సంబోధించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ క్రైస్తవ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ గణపతి ఆలయాన్ని సందర్శించిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 20) : పాడి పరిశ్రమ అభివృద్ధి చైర్మెన్‌గా నియమితులైన బొర్రా జ్ఞానేశ్వర్ శ్రీ విజయ గణపతి దేవాలయం దర్శించి విశేష పూజలు చేయించారు. అనంతరం విజయ గణపతి దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. 16 వ వార్డు కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పాడి పరిశ్రమ అభివృద్ధికి తన వంతు చొరవ చూపుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిందన్నారు. ఈ మేరకు తాను పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అంతేకాకుండా ఆలయ అభివృద్ధికి తన వంతుగా తోడ్పాటునందిస్తానని వెల్లడించారు.

# స్పెల్ 'బీ'లో లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థుల ప్రతిభ




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి ): బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థులు స్పెల్ బి పోటీలలో ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో లార్డ్స్ ఒలింపియాడ్ లో విద్యార్థులు స్పెల్ 'బి ను ' మైండ్ వార్స్ సంస్థ నిర్వహించిన ఆంగ్ల పదకోశ ప్రావీణ్య పరీక్షల్లో ఏడుగురు లార్డ్స్ ఓలింపియాడ్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ర్యాంకులు సాధించి తమ సత్తను చాటిన విద్యార్థులను లార్డ్స్ సంస్థ యజమాన్యం అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... మాతృభాషకు సంపూర్ణ విలువదిస్తూ సాధించే విధంగా శిక్షణ పొంది జీవితంలో ఎన్నో కీర్తి ప్రతిష్టలు సాధించాలని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భానూరి శ్రీనివాసరెడ్డి, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి మనస్ఫూర్తిగా అభినందించారు.

## గెలాక్సీ ఏ35 5జీ విడుదలతో మిడ్-ప్రీమియం విభాగంలో బలోపేతం చేయనున్న శాంసంగ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశవు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ బుధవారం అద్భుతమైన అభిష్కరణలతో కూడిన గెలాక్సీ వీరిరి 56, 935 50లను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది.నూతన ఏ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లా గ్లాస్ విక్టస్– రక్షణ ఏఐ ద్వారా మెరుగుపర చబడిన కెమెరా ఫీచర్లు అనేక ఇతర కొత్త ఫీచర్లతో పాటు ట్యాంపర్–సిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్ శాంసంగ్ వాక్స్ వాల్ట్తో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్స్ తో సహా మరెన్నో నూతన ఫీచర్స్ ను కలిగి ఉంటాయి.గత రెండు సంవత్సరాలుగా భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్మార్ట్ ఫోన్ సిరిస్ గెలాక్సీ ఏ సిరీస్ నిలిచింది. ఎంజెడ్ వినియోగ నడుము అపూర్వమైన ఆదరణను పొందింది. గెలాక్సీ ఏర5 56 ఏ 35 ఎస్జీ విడుదల ప్రతిష్టాత్మక ఆవిష్కరణలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. గెలాక్సీ ఎరిపి 235 5జీ 5జీ స్మార్ట్ ఫోన్ సెగ్మెంట్, దేశంలో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న మిడ్– ప్రీమియం రూ. 30,000–రూ. 50,0001 సెగ్మెంట్లో మా నాయకత్వాన్ని ఏకీకృాఎతం చేయడం లో మాకు సహాయపడతాయని శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ ఘఫ్రన్ అలం అన్నారు. మొదటి సారి, గిలాక్షీ ఏ55 56 ఒక మెటల్ ఫ్రేము పొందుతుంది. గెలాక్సీ 235 5జీ కి ప్రీమియం గ్లాస్ బ్యాక్ కలిగి ఉంది. ఈ పోస్టు మూడు: అధునాతన రంగులలో అందుబాటులో ఉన్నాయి–అవి అసమ్ లిక్. అమ్ ఐస్ బ్లూ నేవీ లో లభిస్తాయి. ఐపి 67 రేట్ చేయబడ్డాయి. అంటే మీటర్ మంచినీటిలో 30 నిమిషాల వరకు తట్టుకోగలవు అది దుమ్ము ఇసుకను నిరోధించడానికి కూడా నిర్మించబడ్డాయి. 56–అంగుళాల ఎచ్ డి + సూపర్ అమోలెడ్ డిస్ప్లే కనిష్టీకరించిన బెజెల్స్, 120 రిఫష్ రేట్ చాలా మృాఎదువైన పనితీరును అందిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్లు ముందు వెనుక కాన్నింగ్ క్లాస్ విక్టస్–రక్షణతో వస్తాయి. గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఎ35 5జీ తో, శాంసంగ్ నాలుగు తరాల వరకు అండ్రాయిడ్ ఓఎస్ అప్గ్రేడ్లను ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలను అందిస్తుంది. అన్ని తాజా గెలాక్సీ ఆండ్రాయిడ్ పీచర్లతో పరికరాలను ఉంచడం ద్వారా వాటి జీవితచక్రాన్ని అప్టిమైజ్ చేస్తుంది.ఇతర ఆఫర్లు: శాంసంగ్ వాలెట్ మొదటి విజయవంతమైన పై రూ. 250 విలువైన అమెజాన్ వోచర్ను పొందండి.యుట్యూబ్ ప్రీమియం: 2 నెలలు ఉచితం (ఏప్రిల్ 2025 వరకు)మైక్రోసాఫ్ట్ 355: మైక్రోసాఫ్ట్ 365 బేసిక్ 6 నెలల క్లౌడ్ స్టోరేజ్ (100 జీబి వరకు, జూన్ 30, 2024లోవు రిడెంప్షన్ ను ఆఫర్ చేయండి),255 5జీ గెలాక్సీ ఏ35 5కొనుగోలుదారులు శాంసంగ్ ప్రత్యేకమైన భాగస్వామి స్టోర్లు, శామ్ సంగ్. కామ్ ఇతర ఆన్లైన్ ప్లాట్ఫారమ్లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి.

## ఉగాది కవితల పోటీలకు ఆహ్వానం



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో కవితల పోటీలను నిర్వహిస్తున్నట్లు భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో రాబోయే క్రోధి నామ సంవత్సరం సందర్భంగా నిర్వహించే ఈ పోటీలకు ఆసక్తి గల కవులు, రచయితలు పోటీలలో పాల్గొనాలన్నారు. ప్రధానంగా సామాజిక స్పృహ కల్గిన అంశం రాయొచ్చు అని, కవిత 10 నుండి 35 లైన్లకు మించరాదని, కవిత కొత్తదై ఉండాలని మూర్తి వివరించారు. ఇతర గ్రూప్‌లలోను పత్రికలు, సామాజిక మాధ్యమాలలో ప్రచురితమై ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. పోటీలకు పంపిన కవితలను విజేతలన ప్రకటించే వరకు మరే ఇతర చోట్ల పోస్ట్ చేయరాదన్నారు. కవితలను ఉగాది కవితల పోటీ తేదీ స్పష్టంగా వేసి ఏప్రిల్ 5వ తేదీ రాత్రి లోగా పోస్టు చేయాలని తెలిపారు. రాసిన కవిత తమదే అన్నట్లు ఎవరిది కాపీ కాదని తెలుపుతు ఒక లెటర్ కూడా దీంతో జతపరిచాలని, సమయం దాటిన తర్వాత వచ్చిన కవితలు పరిశీలనలోకి తీసుకోబడవన్నారు. తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదేనని, సరైన సమయంలో వచ్చిన కవితలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన వాటికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు మూర్తి తెలిపారు. కవితల పోటీలకు ప్రవేశ రుసుము వంద రూపాయలు నిర్ణయించామని, కవితలు పంపడంతో పాటు ఇతర వివరాలకు 8919416798 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని మూర్తి వెల్లడించారు.

## హౌజింగ్ బోర్డు స్థల కబ్జాపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన రహీంపురా సి.ఐ.బి. క్వార్టర్స్ ప్రతినిధులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం మంగళ్‌హాట్ డివిజన్ రహీంపురాలోని సి.ఐ.బి. క్వార్టర్స్‌వద్దగల హౌజింగ్ బోర్డుకు చెందిన ఖాళీ స్థలంను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని,అట్టి స్థలాన్ని కాపాడి, స్థానికుల అవసర నిమిత్తం కళ్యాణ మండపంను నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ స్థానిక సూర్య యూత్ అసోసియేషన్,గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరమ్ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లనుకల్సి వినతిపత్రం అందజేశారు. అందుకు ఇద్దరు మంత్రులు స్పందించి, ఇక్కడి స్థలం కబ్జా కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని వారు తగిన హామీ ఇచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా గన్‌ఫౌండ్రి డివిజన్ ఇసామియాబజార్‌లోని మేఘరాజ్ భవన్‌వద్దగల ఖాళీ ప్రాంతంలో అంగన్‌వాడి కేంద్రాన్ని,మహిళా భవన్‌ను నిర్మించేందుకు తగిన నిధులను కేటాయించాలని ఫోరం కన్వీనర్ బద్దం సతీష్ గౌడ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. అనంతరం సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జైరాం,ఉపాధ్యక్షులు పరమేష్‌కుమార్,వినోద్‌కుమార్, జాన్సన్ రిచర్డ్,ఫోరం కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్‌లు మాట్లాడుతూ గతంలో సి.ఐ.బి. క్వార్టర్స్‌వద్దగల హౌజింగ్ బోర్డుకి సంబంధించిన ఖాళీ స్థలాన్ని కబ్జా కాకుండా గృహ నిర్మాణ బోర్డు తరపున ప్రహరీ గోడను నిర్మిస్తుండగా, కబ్జాదారులు సంబంధిత కాంట్రాక్టర్‌ను భయభ్రాంతులకు గురిచేసి, నిర్మాణ పనులను అడ్డుకున్నారని వారు గుర్తు చేశారు. ఈ ఖాళీ స్థలంలో నిరుపేదలందరికి ఎంతో ఉపయోగపడేవిధంగా కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి,పొన్నం ప్రభాకర్‌లను కోరారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కుషాయిగూడ లోని సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అతి తక్కువ ఫీజులు తీసుకొని ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో సేవలు అందిస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృాఎషి చేస్తున్న డాక్టర్ అన్వేష్ ను అభినందించారు. సన్ సీడ్ హాస్పిటల్ ప్రారంభించిన అణతి కాలంలోనే 1500 ఇన్ పేషెంట్లకు, 5,000 పైగా ఔట్ పేషెంట్లకు వివిధ రకాల సేవలను, శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హాస్పిటల్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపార దృాఎక్పథంతో కాకుండా సామాజిక బాధ్యతతో సేవలందిస్తున్న సన్ సీడ్ యాజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు. తక్కువ ధరకు కార్పొరేట్ స్థాయిలో చికిత్సలు అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. సన్ సీడ్ హాస్పిటల్ సేవలను క్షేత్రస్థాయిలో విస్తరించి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశించారు. డాక్టర్ అన్వేష్, డాక్టర్ బానుచందర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ పావని లు సుమారు 300 మంది పేషెంట్లకు వైద్య శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్, గైనకాలజీ, డెంటల్, డెర్మటాలజీ తదితర సమస్యలకు సలహాలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్ సీడ్ హాస్పిటల్ సిబ్బంది కాప్రా లయన్స్ క్లబ్ ప్రతినిధులు సురేష్ కుమార్, హరీష్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్యామ్‌బాబా నిషాన్ యాత్రకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃఅమలక ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం ఉదయం శ్రీశ్యామ్ బాబా ఫాల్గుణ మేళా,నిషాన్ యాత్రకు బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు కాచిగూడవద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆశిష్ ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు వై.శ్రీనివాస్‌రావు,రాజశేఖర్,రాజరాం,ఆశిష్ వ్యాస్,జనార్ధన్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం భుమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్.. కాప్రా ,తిరుమల శివపురి కాలనీ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం లో భుమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భుమిపూజ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం కమిటీ సభ్యులు చంద్రశేకర్ రావు ,సుమన్ యాగంటి ,రాంగోపాల్ రెడ్డి ,రాజ బురడి ,గణేష్ గిరి ,రేవంత్ రాగం ,బిట్ల రమేష్ ,సుజిత్ బిల్లం ,సురేష్ భలేరావు , ,వెంకటి రవి కుమార్ ,బాల భాస్కర్ రావు ,యోగానంద్ ,నాగేంద్రనాథ్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు.

## రసాయన కార్బైడ్ ఇథైన్‌తో మాగబెట్టిన మామిడి పండ్లను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ సిటీ పోలీసులు, ఫూడ్ సెఫ్ట్ అధికారులుకల్సి బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో,వేర్‌హౌస్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించగా, అందులో రసాయన మందులను మామిడి పండ్లమీద చల్లి,మామిడి కాయలను పండ్లుగా మార్చుతున్నట్లు తగిన సమాచారం లభించడంతో, బుధవారం సంబంధిత అధికారులుకల్సి దాడులు నిర్వహించి, ఐదుగురు నిందితులను పట్టుకుని,సుమారు 13లక్షల విలువైన మామిడి పండ్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావు, ఇన్ స్పెక్టర్ బి. బాలస్వామి, జాకీర్ హుస్సేన్, అల్లె నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- కలెక్టరేట్‌లో ఎంసిఎంసి, మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్


కలెక్టరేట్‌లో ఎంసిఎంసి,మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి20)ःపార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యములో వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి),మీడియా సెంటర్‌ను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం సి ఎం సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారిణి చెన్నమ్మ,ఏపిఆర్ఓ ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంసిఎంసి,మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న డిపిఆర్ఓ చెన్నమ్మ

## ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి – ఆర్డిఓ అనంతరెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 20): రాబోయే పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి రాజకీయ నాయకులు సహకరించాలని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి పిలువునిచ్చారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూలు విడుదల అయింది కావున ఎన్నికల ప్రవర్తన నియమావలిని వివిధ రాజకీయ పార్టీలు పాటించాలని సూచించారు. నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి సమావేశాలు ర్యాలీలు ప్రచార వాహనాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. జరగబోయే పార్లమెంట్ పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ శాతం పెరగడానికి దృష్టి సారించాలనీ తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతి యువకులందరూ ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం, టిడిపి, నాయకులు సాయి తేజ, నిట్టు జగదీష్, బోస్ పల్లి ప్రతాప్, శేఖర్, సామేలు, పురుషోత్తం, జలమోని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమరోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోని రెవిన్యూ అధికారులు

- పర్యవేక్షించడం సరే రోడ్డును తొలగించడం ఎప్పుడు ?
- వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం జనగాంలో ప్రభుత్వ భూమిలోంచి యధేచ్ఛగా రోడ్డు వేసిన వ్యాపారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి20)ःఎద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 178 లో అక్రమంగా ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి రోడ్డు నిర్మించాడని ప్రచురితమైన కథనానికి పెద్దేముల్ రెవెన్యూ అధికారులు స్పందించి, రోడ్డును పరిశీలించి అది అక్రమ నిర్మాణమే అని తేల్చి చెప్పారు. అట్టి భూమిలో లావుని పట్టా ఉన్న పట్టాదారుకు రోడ్డును తొలగించమని సూచించారు. కాగా సదరు పట్టాదారు మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారి చెప్పిందే విని రెవెన్యూ అధికారులకు పంట నాశనం అవుతుందని అని కొన్ని రోజుల తర్వాత తొలగిస్తామని బుకాయిస్తున్నారు. ఇదంతా ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారి,ఆ పట్టాదారులతో ఆడిస్తున్న నాటకం మాత్రమే. పంట ఉండగానే రోడ్డు నిర్మించినప్పుడు నాశనం కాని పంట రోడ్డును తొలగిస్తే ఎలా నాశనం అవుతుందో, వారి మాటలను రెవెన్యూ అధికారులు ఎందుకు వింటున్నారో అర్థం కావడం లేదు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఒక అడుగు ముందుకు వేసి ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించి రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కొరడా ఝులిపిస్తారో లేకా వారికే వంత పాడుతారో వేచిచూడాలి. ఇకనైనా జిల్లా కలెక్టర్ ఇలాంటి విషయాలలో చొరవ తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## నేడు బీజేఎంసీలో అవిశ్వాస తీర్మానం


బీజేఎంసీ కార్యాలయం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నేడు జరగనుంది. ఈ మేరకు మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌కు ఎంత మంది వ్యతిరేకంగా ఓటు వేస్తారో, అనుకూలంగా ఎవరు ఓటు వేస్తారోనని కార్పోరేషన్‌లో చర్చ కొనసాగుతుంది. ఇటివల ప్రభుత్వం మారిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ చేరారు. కాగా అవిశ్వాస తీర్మానం వీగుతుందా లేదా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

## ఆర్ఎంపి డాక్టర్ వైద్యం వికటించి వ్యక్తి మృతి

- మృతుడు దోమ మండలం ఊటుపల్లికి చెందిన బంటు శ్రీనివాస్
- వ్యక్తి మృతికి కారణమైన ఆర్ఎంపి డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలంటున్న మృతుని కుటుంబ సభ్యులు
- శ్రీనివాస్ మృతికి తను కారణం కాదని బుకాయిస్తున్న ఆర్ఎంపి డాక్టర్ గఫార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి20)ः ఆర్ఎంపి డాక్టర్ చేసిన వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలం ఊటు పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా దోమ మండలం ఊటుపల్లి గ్రామానికి చెందిన బంటు శ్రీనివాస్ (29) చాతి నొప్పితో భాదపడుతూ పరిగిలోని ఆర్ఎంపి డాక్టర్ గఫార్ దగ్గరకు చికిత్స కోసం వెళ్లాడు.ఆర్ఎంపి డాక్టర గఫార్ శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు చేసి కొన్ని మందులు ఇచ్చి పంపించాడు.ఆర్ఎంపి డాక్టర్ గఫార్ ఇచ్చిన మందులు వేసుకున్న శ్రీనివాస్ పదినిమిషాల్లో కుప్పకూలాడు.కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌ను వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శ్రీనివాస్ అప్పటికే మృతి చెందినట్టు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు నిర్ధారించారు.శ్రీనివాస్ మృతికి ఆర్ఎంపి గఫార్ కారణమని మృతుని కుటుంబ సభ్యులు,స్థానికులు క్లీనిక్ వద్ద ఆందోళన చేశారు.శ్రీనివాస్ మృతికి కారణమైన ఆర్ఎంపి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శ్రీనివాస్‌కు సాధారణ మందులిచ్చి పంపించానని,శ్రీనివాస్ మృతికి తనకు ఎలాంటి సంబంధం లేదంటున్న ఆర్ఎంపి డాక్టర్ గఫార్ తెలిపాడు.మృతుడు శ్రీనివాస్‌కు భార్య,ఇద్దరు పిల్లలున్నారు. గతంలో ఈ వైద్యుడి నిర్లక్షంతో ఓ మహిళ మృతి చెందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## మల్కాజ్ గిరి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి గెలుపు ఖాయం

### పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 20)ः మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు ఖాయమని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ని రాగిడి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని భీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక సైనికుడివలె పనిచేసి విజయ డంకా మోగించి రాగిడి ని పార్లమెంట్‌కి పంపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎంపల్ల అనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,బండారి రవీందర్, జావీద్ ఖాన్,మల్లం వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 20) : గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీ నెమలినగర్‌లో సీపీఎం పార్టీ నాయకురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సీపీఎం పార్టీ గండిపేట్ మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని హైదరాబాద్ సంస్థలో ఫ్యూడల్ వ్యవస్థ జాకిర్దారు రజాకర్ల రాక్షసత్వం మీద ఆ తర్వాత భారత సైన్యం మీద తెలంగాణలోని స్త్రీ, పురుషులను ఏకం చేసి వారి హక్కుల సాధన కోసం కనీస పౌర హక్కుల విద్య వైద్యం అవకాశాలు శూన్యంగా ఉన్న సందర్భాలలో రైతుల మీద మోయలేని పన్నుల భారం మోపారన్నారు. రాజాకార్లను తరిమికొట్టిన వీర వనిత ఆమె అని వ్యాఖ్యానించారు. ఆమె నేటి యువతకు ఆదర్శనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల సీపీఎం పార్టీ నాయకులు ఎం.అశోక్, జీ.నాగేష్‌గౌడ్, బీ.లక్ష్మణ్‌కుమార్‌గౌడ్, మహేష్ యాదవ్, ఆర్.వీరేష్, రఘు, ఎం.రామాంజనేయులు, సురేష్, సీటీయూ గండిపేట్ మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, ఐద్వా మహిళా నాయకురాలు మణికొండ మున్సిపాలిటీ కార్యదర్శి శివానీ, అధ్యక్షురాలు రేణుక, సావిత్రి, రమ్య, నందిని తదితరులు పాల్గొన్నారు.